

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

వీసీలో మాట్లాడుతున్న సీఎం

వానాకాలం సాగుకు సన్నద్ధం!



- జిల్లాలో ఆరుతడి పంటలు మొక్కజొన్న, పసుపు, సోయా సాగుకు ఏర్పాట్లు
- వరి సాగును మొదలు పెడుతున్న రైతులు
- ముందే వర్షాలు పడటంతో ఏర్పాట్లలో అధికారులు

నిజామాబాద్, మే 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఈయేడు వేసవిలోనే వర్షాలు కురుస్తుండడంతో రైతులు వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్నారు. ముందస్తుగానే దుక్కులు సిద్ధం చేసిన రైతులు.. పంటలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వరిసాగుకు నారుమళ్లను సిద్ధం చేసిన రైతులు మరో భారీ వర్షం పడగానే పెద్ద మొత్తంలో నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. మే చివరి వారంలోనే భారీ వర్షాలు పడటంతో ముందస్తుగా పంటలు వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరో భారీ వర్షం పడితే పెద్ద ఎత్తున మొక్కజొన్న, సోయా, పసుపు వేసే విధంగా అన్ని సిద్ధం చేస్తున్నారు. వర్షాలు తగ్గినా బోర్ల సహాయంతో ఆరుతడి పంటలను వేసే విధంగా ప్రయత్నాలను చేస్తున్నారు. ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎక్కువగా ఆరుతడి పంటలు వేసేందుకు రైతులు విత్తనాలతో పాటు ఎరువులను సిద్ధం చేసుకున్నారు. పూర్తిస్థాయిలో పంటలను వేసేందుకు సిద్ధమవుతున్నారు. వర్షాకాలం ఆరంభానికి పది రోజుల ముందే రోహిణికార్తెలో భారీ వర్షాలు పడటంతో వ్యవసాయ శాఖ అధికారులు కూడా అప్రమత్తం అయ్యారు. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మకుండా చర్యలను చేపడుతూనే ప్రత్యేక బృందాలను నియమించి విత్తన దుకాణాలను తనిఖీలు చేస్తున్నారు. రాబోయే మరో నాలుగు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు వస్తాయని వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేయడంతో రైతులు కూడా పూర్తిస్థాయిలో పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

పది రోజుల ముందే వర్షాలు

జిల్లాలో ఈ సంవత్సరం పది రోజుల ముందే భారీ వర్షాలు పడ్డాయి. అన్ని మండలాల పరిధిలో సరాసరి సగటు వర్షపాతానికి మించి వర్షం పడింది. జిల్లాలో అన్ని మండలాల పరిధిలో నాలుగు రోజుల్లో 112 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది. కొన్ని మండలాల పరిధిలో అతి భారీ వర్షాలు కూడా పడ్డాయి. జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో పడిన వర్షాలకు రైతులు పంటలు వేసేందుకు దుక్కులను సిద్ధం చేస్తున్నారు. వానాకాలం సాగుకు సన్నద్ధం అవుతున్నారు. పూర్తిస్థాయిలో పంటలు వేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ముందస్తుగా ఆరుతడి పంటలు వేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. జిల్లాలో ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల పరిధిలో రైతులు పసుపు, మొక్కజొన్న, సోయా సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ డివిజన్ పరిధిలో అత్యధికంగా పసుపు సాగు చేస్తున్నారు. పసుపుతో పాటు అంతర పంటగా మొక్కజొన్న వేస్తున్నారు. దుక్కులను సిద్ధం చేయడంతో పాటు విత్తనాలు, ఎరువులను సమకూర్చుకొని పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

5లక్షల61వేల266 ఎకరాల్లో సాగు అంచనా

జిల్లాలో ఈ సంవత్సరం వానాకాలంలో 5లక్షల 61వేల 266 ఎకరాల్లో పంటలు సాగు చేస్తారని అంచనా వేశారు. అత్యధికంగా వరిసాగు అవుతుందని అంచనాకు వచ్చారు. జిల్లాలో ఈ వానాకాలంలో కూడా 4లక్షల 37వేల 135 ఎకరాల్లో వరిసాగు అవుతుందని యాక్షన్ ప్లాన్‌లో పొందుపరిచారు. వరి సాగుకు రైతులు ఇప్పటికే సిద్ధమయ్యారు. బోధన్ డివిజన్ పరిధిలో వరినారుమల్లను పోసిన రైతులు జూన్ ఆరంభం నుంచి నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో ఆర్మూర్ డివిజన్ పరిధిలో మొక్కజొన్న, సోయాబిన్, పసుపు సాగు చేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఇప్పటికే దుక్కులను దున్నే రైతులు మరో వర్షం పడగానే ఆరుతడి పంటలను వేసేందుకు సిద్ధమవుతున్నారు. పసుపు, మొక్కజొన్న, సోయాకు సంబంధించిన విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎరువులను కూడా కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుతున్నారు. ఆరుతడి పంటల్లో భాగంగా వీటితో పాటు కంది, పెసర కూడా కొంత విస్తీర్ణంలో వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో వరిసాగు అత్యధికంగా సాగు అవుతుండటంతో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా లక్షా 40వేల క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచారు. సహకార సొసైటీల ద్వారా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశారు. వీటితో పాటు మొక్కజొన్న 5వేల క్వింటాలు, సోయాబిన్ 11,358 క్వింటాళ్లు అవసరం అని నివేదించారు. జిల్లాలో ఈ వానాకాలం పంట కోసం లక్షా 47వేల 109 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం అని అంచనా వేశారు. దీనిలో అత్యధికంగా యూరియా 75వేల మెట్రిక్ టన్నుల అవసరం పడుతుందని నివేదించారు. ఇప్పటికే 20వేల మెట్రిక్ టన్నులను అందుబాటులో ఉంచారు. కాంప్లెక్స్ ఎరువులు 45వేల మెట్రిక్ టన్నులు అవసరం అని అంచనా వేశారు. 10వేల టన్నులు అందుబాటులో ఉంచారు.

పంట రుణాలకు ఏర్పాట్లు

జిల్లాలో ఈ సంవత్సరం వానాకాలంలో పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ నిర్ణయం ప్రకారం 4,826కోట్ల రూపాయలను రెండు సీజన్‌లో ఇచ్చేందుకు నిర్ణయించారు. వానాకాలంలో 2500కోట్ల వరకు పంటరుణాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముందస్తుగా వర్షాలు పడటంతో రైతులు ఈ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కోటగిరి మండలంలోని రాంపూర్‌లో వరినాట్లను కూడా రైతులు మొదలు పెట్టారు. ఈ మండలంతో పాటు మోస్రా, చందూర్,

మిగతా 8వ పేజీలో...



ధాన్యం సేకరణలో జిల్లా ఫస్ట్

- కలెక్టర్‌తో పాటు అధికారులను అభినందించిన సీఎం

నిజామాబాద్, మే 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్రంలోనే ధాన్యం సేకరణలో ఇందూరు జిల్లా అగ్రగామిగా నిలవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి మంగళవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ధాన్యం సేకరణ, ఖరీఫ్ సాగుకు సన్నద్ధత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, భూ భారతి, రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమీక్షించారు. ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా ఇప్పటికే 8లక్షల 19వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందన్నారు. ధాన్యం సేకరణ పూర్తిచేయడంతో పాటు చర్యలు చేపట్టిన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన ధాన్యాన్ని సేకరించాలన్నారు. లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మిల్లర్లు, దళారులు రైతులను నష్టపరిచే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించినందున ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై అవసరమైతే పీడీ యాక్టును అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. మండలస్థాయిలో తహసీల్దార్లు, మైనింగ్, కార్మిక శాఖ అధికారులతో కలిసి ధరల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ఉచిత ఇసుక కూపన్లు అందించాలన్నారు. ఇటుక తయారీ, సెంట్రిక్ యూనిట్లు ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి రుణాలు అందించాలన్నారు. జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రులు ఈనెల 28, 29 తేదీల్లో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అన్ని సమీక్షించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు జిల్లాలో ధాన్యం సేకరణపై సీఎంకు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అంకిత, కిరణ్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ సాయగౌడ్, సివిల్ సప్లయి డీఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి అరవింద్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వీరయ్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రేపు జాబ్‌మేళా

నిజామాబాద్ అర్బన్, మే 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కోసం గురువారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి మధుసూదన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. పేటీఎం కంపెనీ నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాలో ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టు కోసం ఏదైనా డిగ్రీ, ఇంటర్, ఎస్సెస్సీ పాసైన వారు అర్హులని తెలిపారు. ఆసక్తిగల వారు శివాజీనగర్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 నుంచి పాల్గొనాలని అన్నారు. ఎంపికైన వారు నిజామాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుందని అభ్యర్థులు తమ వెంట రెజ్యూమ్, ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్లు, ఫొటో తీసుకొని రావాలని ఇతర వివరాలకు 9948748428, 7702259070 నెంబర్‌ను సంప్రదించాలని ప్రకటనలో కోరారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సాయిచైతన్య

అంతర్రాష్ట్ర ఆల్ప్రాజోలం ముఠా అరెస్టు

- రూ.3కోట్ల విలువైన ఆల్ప్రాజోలంతో పాటు రూ.4కోట్ల విలువైన ముడి సరుకు స్వాధీనం
- ఎరువుల పంపిణీ ముసుగులో మత్తు దందా
- వివరాలు వెల్లడించిన పోలీసు కమిషనర్ సాయిచైతన్య

నిజామాబాద్ అర్బన్, మే 27 (ఆంధ్రజ్యోతి): ఎరువుల తయారీ పరిశ్రమ ముసుగులో ప్రాణాంతకమైన ఆల్ప్రాజోలం తయారు చేసి చెలామణి చేస్తున్న అంతరాష్ట్ర ముఠాను జిల్లా పోలీసులు పట్టుకున్నారు. బోధన్ రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలో ఈ ముఠాను పట్టుకున్నట్లు పోలీసు కమిషర్ సాయిచైతన్య తెలిపారు. మంగళవారం పోలీసు కమిషనరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నార్కోటిక్ డ్రగ్ బృందం ఇంటర్‌షిప్ ద్వారా బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు ఆధ్వర్యంలో ఈ ముఠాను పట్టుకున్నట్లు సీపీ తెలిపారు. మహారాష్ట్రలోని సతారా జిల్లాలోగల సూర్యప్రభ ఫార్మా కేన్ ఇండస్ట్రీలో నిషేధిత మత్తు పదార్థాలు తయారు అవుతున్నట్లు గుర్తించినట్లు సీపీ తెలిపారు. ఈ కంపెనీని నడుపుతున్న అమర్‌సింగ్ దేశ్‌ముఖ్, ప్రసాద్ కడేరి, బయోసిమ్యూలెంట్ కంపెనీ యజమాని బాబురావు, ఆల్ప్రాజోలం కొను గోలు చేసిన లక్ష్మణ్‌గౌడ్, రాశీ ట్రేడర్స్ ఫార్మా కంపెనీ విశ్వనాథ్‌లను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలోని కల్లు డిపోలకు అక్రమంగా ఆల్ప్రాజోలం రవాణా చేస్తున్నట్లు గుర్తించామని నిందితులు బోధన్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని సాలూరా గ్రామంలో లక్ష్మణ్‌గౌడ్‌కు 2.5 కిలోల ఆల్ప్రాజోలం డెలివరి చేసే సమయంలో అరెస్టు చేసినట్లు తెలిపారు. తద్వారా ఆల్ప్రాజోలం అక్రమంగా రవాణా చేస్తున్న ముఠా గుట్టు రట్టయిందన్నారు. తదుపరి దర్యాప్తు కోసం నిందితులను కస్టడీకి తీసుకుంటామని తెలిపారు. మహారాష్ట్రలోని ఉమెర్గా నుంచి సోలాపూర్ వెళ్లే జాతీయ రహదారిపై నిందితుల్లో ఒకరైన బాబురావు నుంచి రూ.3కోట్ల విలువైన 30 కిలోల ఆల్ప్రాజోలం, సతారా జిల్లాలోని అమర్‌సింగ్ దేశ్‌ముఖ్ నివాసంలో రూ.12లక్షల నగదు, 4కోట్ల విలువ చేసే ముడి సరుకును సూర్యప్రభ ఫార్మా కంపెనీలో సీజ్ చేసినట్లు సీపీ తెలిపారు. నిందితులు వినియోగిస్తున్న ఫోర్డ్ కారును కూడా సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన సీఐ విజయ్‌బాబు, నార్కోటిక్ బృందం, ఇతర పోలీసు సిబ్బందికి రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురికి జైలు

- 26 మందికి జరిమానా

నిజామాబాద్ అర్బన్, మే 27 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ డివిజన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురికి జైలు శిక్ష 26 మందికి జరిమానా విధించారు. సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు డ్రంకెన్ డ్రైవ్ కేసులు నిర్వహించి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించి మంగళవారం కోర్టులో హాజరుపర్చగా స్పెషల్ జుడీషియల్ రెండో క్లాస్ మెజి స్ట్రేట్ నూర్జహాన్ వారిలో ఐదుగురికి జైలు శిక్షతో పాటు 26మందికి జరిమానా విధించినట్లు ఏసీపీ రాజావెంకటరెడ్డి తెలిపారు. ప్రజలు మద్యం తాగి వాహనాలు నడపొద్దని వాహనాలు నడిపేటప్పుడు సంబంధిత పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు.

ఒకరికి రెండు రోజుల జైలు

మోపాల్: మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మల్లేష్ అనే వ్యక్తి మద్యం తాగి వాహనం నడపడంతో మంగళవారం న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వర్షం నీరు నిలువ ఉండకుండా
ముందస్తు చర్యలు చేపట్టాలి
మురుగు కాలువల పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలి: కలెక్టర్ 8

పసుపు బోర్డుకు రూరల్ ఎమ్మెల్యే
క్యాంప్ కార్యాలయం కేటాయింపు
నెలకు రూ. 52,676 చొప్పున కిరాయి 8
రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు

పనుల ప్రారంభమెన్నడో?
- టెండర్లు ఖరారైనా మొదలు కాని కల్వర్టు నిర్మాణ పనులు 7
- నిధులు రావని కాంట్రాక్టర్ వెనకడుగు!

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆధునిక దేవాలయం

ఎస్సారెస్పీ డీఈ గణేష్

ప్రాజెక్టుపై నెహ్రూ విగ్రహానికి నివాళులు

మెండోర, మే 27 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆధునిక దేవాలయంగా విరాజిల్లుతుందని ప్రాజెక్టు డీఈ గణేష్ అన్నారు. మంగళవారం నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపై నెహ్రూ విగ్రహానికి ప్రాజెక్టు అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలో అతిపొడవైన గోదావరి నది ద్వారా 1963 ముందు ప్రతీ సంవత్సరం వానాకాలం వరదలతో వేల టీఎంసీల వర్షపు నీరు వృథాగా బంగాళాఖాతంలో కలిసేవని తెలిపారు. ఈ నీటికి అడ్డుకట్ట వేసి ప్రాజెక్టు నిర్మించి ఆ నీటితో ఉత్తర తెలంగాణలోని లక్షల ఎకరాల బీడుభూమిని సాగుభూమిగా పచ్చని వ్యవసాయ తెలంగాణగా మార్చాలనే ఉద్దేశ్యంతో ముందు చూపుతో 1963లో నెహ్రూ పోచంపాడ్ శ్రీరాం సాగర్ నిర్మాణానికి పునాదిరాయి వేయడంతో సరస్వతి కాలువ, లక్ష్మీకాలువ, కాకతీయ కాలువ, ఇందరమ్మ కాలువల ద్వారా ఉత్తర తెలంగాణలో లక్షల ఎకరాలలో పంటలు పండుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఈ లాల్‌సింగ్, సూపరింటెండ్‌లు గోదావరి, రవీందర్, ఎస్సారెస్పీ టీఎన్‌జీవో అధ్యక్షుడు ప్రవీణ్‌రాజ్, ఉపాధ్యక్షుడు నరేందర్ గౌడ్, ఏఈఈ శ్యాం, సర్కిల్ డివిజన్ ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రాజెక్టుపై నెహ్రూ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ప్రాజెక్టు అధికారి

పిల్లలను క్షేమంగా ఇంటికి చేర్చాలి

- జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్‌రావు

మోపాల్, మే 27 (ఆంధ్రజ్యోతి): స్కూల్ పిల్లలను క్షేమంగా ఇంటి వద్ద చేరవేయాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్ రావు విద్యాసంస్థల బస్ డ్రైవర్లకు సూచించారు. మంగళవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో విద్యాసంస్థల స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రమాదాల నివారణ కోసం రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం డ్రైవర్లకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పిల్లలను స్కూల్‌కు తీసుకెళ్లే ముందు డ్రైవర్లు గురుతర బాధ్యత వహించాలని అన్నారు. పిల్లలను బస్సులో తీసుకెళ్తున్నప్పుడు అనుకోకుండా ప్రమాదాలు జరిగితే పిల్లల తల్లిదండ్రులు ఎంతో బాధపడతారని డ్రైవర్ కుటుంబాలు కూడా బాధపడతారని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు పిల్లలు మిమ్మల్ని గమనిస్తున్నది మర్చిపోవద్దని అన్నారు. బస్సులో పిల్లలు ఉన్నంత సేపు వారితో ఓ తండ్రిలా మెలగాలని అన్నారు. బస్సులు సరిగా లేనప్పుడు విద్యాసంస్థల యజమానులతో చెప్పాలని అన్నారు. బస్సు నడిపే సమయంలో డ్రైవర్లు ఫోన్ మాట్లాడవద్దని సూచించారు. బస్సులో అనుకోకుండా అగ్నిప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శన చేసి చూపించారు. సదస్సులో ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, అగ్నిమాపక స్టేషన్ అధికారి శంకర్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కిశోర్, నగర అధ్యక్షుడు రఘు, విద్యాసంస్థల యజమానులు, డ్రైవర్లు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమామహేశ్వర్‌రావు



- నృత్యం చేస్తున్న విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో అశోక్

పిల్లల సృజనాత్మకతను ప్రోత్సహించాలి



- డీఈవో అశోక్
- ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

నిజామాబాద్ కల్చరల్, మే 27 (ఆంధ్రజ్యోతి): పిల్లల్లో దాగి ఉన్న అనంతమైన శక్తిని గుర్తించి తల్లిదండ్రులు పిల్లల సృజనాత్మకతను ప్రోత్సహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాల్‌భవన్‌లో జరిగిన వేసవి శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకత నైపుణ్యం వంటి అంశాలను నేర్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకోవాలని అన్నారు. బాల్‌భవన్‌లో గత 40 రోజులుగా జరుగుతున్న వేసవి శిక్షణ తరగతుల్లో విద్యార్థులు ఎన్నో అంశాలను నేర్చుకొని తమ ప్రతిభాపాటవాలను చాటుకున్నారని అన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఇలాంటి ఎన్నో విద్యార్థులకు ఉపయోగపడే అంశాలకు వేదికగా నిలుస్తున్న వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. ఆత్మీయ అతిథిగా హాజరైన మనోరమ ఆసుపత్రి డాక్టర్ శశిధర్ దేశ్‌పాండే మాట్లాడుతూ.. విద్యార్థులు అనగానే బాల్‌భవన్ గుర్తుకు వస్తుందని బాల్‌భవన్ విద్యార్థులకు వేసవి శిక్షణలో ప్రతిభకు పదునుపెట్టే అంశాలను నేర్పించడం అభినందనీయమని అన్నారు. అంతకుముందు విద్యార్థులు అన్నమాచార్య కీర్తనలపై చేసిన నృత్యప్రదర్శనతో పాటు విద్యార్థులు నేర్చుకున్న పలు అంశాలను ప్రదర్శించారు. జాదూ రంగనాథ్ తన ఇంద్రజాల ప్రదర్శనతో అలరించారు. ఈ కార్యక్రమంలో బాల్‌భవన్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ ఉమాబాల, ప్రత్యేక అధికారి విఠల్‌రావు ప్రభాకర్, వెంకటలక్ష్మి, పుష్పలత, నటరాజ్, లక్ష్మణ్, రాంచందర్, గణేష్, విజయ, నమ్రత, గణేష్, శ్రీలత, సోనాలి, శ్వేత విద్యార్థులు పాల్గొన్నారు.

నవీపేట ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ



ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

నవీపేట,మే27(ఆంధ్రజ్యోతి): నవీపేట ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంజనా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పలు వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. డెలవరీల సంఖ్య, ఔట్ పేషెంట్ల సంఖ్యను మరింత పెంచాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్ పేషెంట్లకు అందించే ఆహారాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్ కిషన్ తదితరులున్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధుల మంజూరు



ఎంపీ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నవీపేట,మే27(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాళేశ్వర్‌లోని గాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ 5లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని సంఘం సభ్యులు తెలిపారు. మంగళవారం బీజేపీ మండల అధ్యక్షులు సరిన్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఎంపీ 5లక్షల నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

రెంజల్,మే27(ఆంధ్రజ్యోతి): పండుగలు మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ చంద్రమోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని సాటాపూర్ గ్రామంలోని రైతు వేదికలో పోలీసు, రెవెన్యూ, మెడికల్, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా, విక్రయ యాజమానులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతి శనివారం నిర్వహించే సంతలో అక్రమంగా గోవులను రవాణా చేయరాదని, గోవులను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్ అలీ, రాజేందర్ రావు, రాఘవేందర్ గౌడ్, సాయిలు తదితరులున్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కోటగిరి,మే27(ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రతి ఒక్కరు యోగాను అలవాటు చేసుకోవాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయుర్వేద వైద్య అధికారి రాధిక పేర్కొన్నారు. పొతంగల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఆయుష్ శాఖ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యోగాపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సతీష్ గౌడ్, జ్యోతి, పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: జూన్ 21 ప్రపంచ యోగా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసిబ్బందికి అవగాహన కార్యక్రమం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆశ సూపర్ వైజర్ ప్రిసిల్లా, సూపర్‌వైజర్ అన్నయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

భీమ్‌గల్ రూరల్ , మే27(ఆంధ్రజ్యోతి): భీమగల్ మండలంలోని పురాణిపేట్, దేవన్‌పల్లి గ్రామాలలో మంగళవారం ఎంపీడీవో సంతోష్‌కుమార్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు చేస్తున్న మేస్త్రీలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేయాలని పనుల్లో నాణ్యత లోపించకుండా నిర్మించాలన్నారు. మిగత లబ్ధిదారులు పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి జితేందర్, రాజు, కారోబార్‌లు ఉన్నారు.

ఆర్మూర్‌రూరల్: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు అందజేస్తుండగా కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపువెంకటేశ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆర్మూర్‌లో ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వికలాంగులకు రూ.6వేలు, వృద్దాప్య పెన్షన్ రూ. 4వేలు ఇవ్వాలని అన్నారు. రేషన్ కార్డులు ఇస్తామని హామి ఇచ్చిన ఇప్పటి వరకు రేషన్‌కార్డులు ఇవ్వలేదని వెంటనే రేషన్ కార్డు మంజూరు చేయాలన్నారు. ఈసమావేశంలో డివిజన్ కమిటి సభ్యుడుఎల్లయ్య, గంగాదర్, సాయిలు, సుజాత, కుల్దీప్‌శర్మ, పాల్గొన్నారు.

ఐలాపూర్ శివారులో మహిళ దారుణ హత్య

● అత్యాచారం తర్వాత హత్యచేశారని అనుమానాలు
● బలం చేకూర్చుతున్న మద్యం బాటిల్, గ్లాసులు, నైలాన్ తాడు
● సంఘటన స్థలంలో చిందరవందరగా పడివున్న కూరగాయలు



సంఘటన స్థలంలో చిందరవందరగా కూరగాయలు, సుమలత(ఫైల్)

నందిపేట, మే27(ఆంధ్రజ్యోతి): నందిపేట మండలంలోని ఐలాపూర్ గ్రామ శివారులో ఉన్న అర్గుల్ రాజారాం ఎత్తిపోతల పథకం గ్రావిటీ కెనాల్ సమీపంలో సాద సుమలత(42) అనే మహిళ దారుణ హత్యకు గురైంది. ఆమెను పలువురు అత్యాచారం చేసి హత్య చేసివుండవచ్చనే అనుమానం వ్యక్తం అవుతున్నాయి. సంఘటన స్థలంలో మద్యం బాటిళ్ళు, గ్లాసులు, నైలాన్‌తాడు పలు రకాల కూరగాయలు చిందవందరంగా పడివున్నాయి. పూర్తి వివరాలకు వెళ్తే నందిపేట మండలం షాకూర్ గ్రామానికి చెందిన సాద సుమలత వ్యవసాయ కూలీగా పనిచేస్తోంది. సుమలత సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు చౌడమ్మ కొండూర్‌లోని బంధువుల ఇంట్లో జరిగిన శుభాకార్యానికి వెళ్లింది. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటల తర్వాత కూరగాయల కోసం నందిపేట సంతకు వెళ్లింది. కూరగాయలు కొనుగోలు చేసి రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో సుమలత కొడుకు సాద సంజయ్ వెతకగా మంగళవారం ఐలాపూర్ శివారులోని గ్రావిడి కెనాల్ సమీపంలో శవమై కన్పించింది. స్థానిక రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. సుమలతకు గుర్తు తెలియని దుండగులు మద్యం తాగి ఆమెకు తాగించి అత్యాచారం చేశారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సుమలత మెడకు నైలాన్‌తాడుతో ఉరివేసి హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతురాలి కొడుగు సంజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజనిర్ధారణ కోసం ఆమె శవాన్ని పోస్టుమార్టంకు తరలించి అన్ని పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

కుల,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

● పార్టీ బలోపేతానికి అందరు కలిసి పనిచేయాలి
● 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే అధ్యక్ష పదవులు
● జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

బోధన్‌రూరల్,మే27(ఆంధ్రజ్యోతి): కుల, మతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ అందరికి సంక్షేమ పథకాలు అందుతాయని, స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని మహాలక్ష్మీ కల్యాణ మండపంలో బోధన్ పట్టణం, మండలం, సాలూర మండల కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేశారన్నారు. ఇది మంచి సంప్రదాయం కాదని కేసీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని అర్హత ఉన్న ఏ ఒక్కరిని వదలకుండా సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. త్వరలోనే బోధన్ పట్టణంతో పాటు నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. స్థానిక సంస్థగత ఎన్నికలలో గెలిచే వారికే టిక్కెట్లు ఇవ్వబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా సంస్థగత ఎన్నికల ఇన్‌చార్జి బల్మూరి వెంకట్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి, ఎల్లమయ్య, నాగేశ్వర్ రావు, మందర్నా రవి, గణపతి రెడ్డి, పాషా మొయినోద్దీన్, అల్లె రమేష్, శరత్, ఆదినారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

● క్రమశిక్షణ గల పార్టీ కాంగ్రెస్ పార్టీ

● పార్టీ బలోపేతం కొరకు కార్యకర్తలు సమిష్టి కృషి చేయాలి

క్రమశిక్షణ గల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కార్యకర్తలు సమిష్టి కృషి చేయాలని నిజామాబాద్ జిల్లా సంస్థగత ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. మంగళవారం మహాలక్ష్మి కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలన్నారు.ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ అర్హులైన ప్రతీఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా సైనికుల్లా పనిచేయాలని పేర్కొన్నారు.

● విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబానికి 15లక్షల అందజేత

ఇటీవల రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మరణించారని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మృతులు ఒడ్డెర గంగారాం, అతని భార్య బాలమణి, కుమారుడు కిషన్ ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారు మృతి చెందడం బాధకరమన్నారు. మృతుడి కుటుంబానికి నార్తల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ పంపిణీ ఆఫ్ తెలంగాణ తరపున ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున మొత్తం 15లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈ ముక్తార్ హైమద్, ఏడీఈ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

● వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, వర్షపు నీరు ఎక్కడ ఆగకుండా చర్యలు చేపట్టాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని 5, 35, 37, 38వార్డులలో ఆయన పర్యటించారు. లోతట్టు ప్రాంతాలలో నీళ్లు ఆగడం వల్ల ప్రజలకు ఇబ్బందులు పడతారని, ప్రజలకు ఎటువంటి అటంకాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్లను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, డీఈ యోగేష్ తదితతరులు పాల్గొన్నారు.

నవీపేట: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లాలోని అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రఘుపతిరెడ్డి గార్డెన్స్‌లో జరిగిన నవీపేట, రెంజల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాన్ని సైతం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

● కాంగ్రెస్ పార్టీలో యువతకు ప్రాధాన్యత: బల్మూరి వెంకట్, ఎమ్మెల్సీ

గ్రామస్థాయిలో పని చేసే యువతకు కాంగ్రెస్ పార్టీలో అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. మంగళవారం నవీపేటలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తే భవిష్యత్‌లో వారు మంచి నాయకులుగా ఎదిగే అవకాశాలు ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో 10సంవత్సరాల పాటు తాను కష్టపడి పని చేస్తే కేవలం 31సంవత్సరాల వయసులోనే తనకు పార్టీ ఎమ్మెల్సీగా నియమించిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నగేష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మొబిన్ ఖాన్, నాగభూషణ్, నవీపేట,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడపల్లి: పార్టీ అభ్యున్నతికి పని చేసిన వారికి ఎల్లప్పుడూ పార్టీ గుర్తు పెట్టుకుని వారి అభివృద్ధికి పాటు పడుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీఒక్కరిని గుర్తు పెట్టుకుని పార్టీ వారికి పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్లా రాంమోహన్, పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు సత్య నారాయణ, బొబ్బిలి శ్రీనివాస్, ఎడపల్లి సహకార సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపా ధ్యక్షురాలు రజితాయాదవ్, ఆయాగ్రామాల పార్టీగ్రామ అధ్యక్షులు, నాయ కులు శంకర్ నాయుడు, బంజ కామప్ప, తూట్కూర్ రవీందర్ రెడ్డి, కంచరి శ్రీనివాస్, యాసాడ రాజ్ కుమార్ తదితరలు ఉన్నారు.

పంట మార్పిడి పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలి

● వ్యవసాయ వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు దినేష్, శ్రీలత

వేల్పూర్ , మే27(ఆంధ్రజ్యోతి): వైవిధ్యకరణ అనేది రైతులు ఒకే తరహా పంటలు సాగుచేయకుండా పంట మార్పిడి పాటిస్తు సుస్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని రుద్రూర్ ప్రాంతీయ వరి పరిశోధన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆకుల దినేష్, శ్రీలత లు రైతులకు సూచించారు. మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో మంగళవారం జరిగిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో వారు మాట్లాడారు. పంట సరళిలో అధిక పోషక విలువలు, అధిక దిగుబడితో పాటు నేల సారాన్ని పెంపొందించే పంటలను చేర్చాలన్నారు. పర్యావరణ సమతుల్యత చేరే వివిధ రకాలైన పప్పు జాతి , నూనే గింజ పంటలను సాగుచేయడం వల్ల నేల పోషికత మెరుగుపడుతుందన్నారు. భూమిపై జీవుల మనుగడ సాగించడానికి చెట్లు చాలా అవసరమని అవి మన పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన భాగమన్నారు. చెట్లు కార్బాన్‌డయాక్సైడ్‌లను గ్రహించడం ద్వారా వాతావరణంలో మార్పుల ప్రభావాన్ని తగ్గిస్తాయన్నారు. చెట్లు గాలిలోని కాలుష్య కారకాలను గ్రహించి గాలిని శుద్ధి చేస్తాయన్నారు. తక్కువ యూరియ వాడి సాగుఖర్చు తగ్గించుకొని భూసార పరిక్షల ఫలితాల ఆధారిత ఎరువుల యాజమాన్యం చేపట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో పీజేటీఎస్ఏయు సలహాకమిటి సభ్యుడు కోటపాటి నర్సింహా నాయుడు, మండల వ్యవసాయాధికారిని శృతి, మండల వెటర్నరి డాక్టర్ సంతోష్‌రెడ్డి, ఏఈవోలు ప్రశాంత్, షబ్బీర్, స్నేహశ్రీ, సాయిరాంరాజ్, స్థానిక గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

● మెండోరలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

భీమ్‌గల్ రూరల్: భీమ్‌గల్ మండలం మెండోర లో మంగళ వారం రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రుద్రూర్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేం ద్రం, వ్యవసాయ పాలిటెక్నిక్ శాస్త్ర వేత్తలు డాక్టర్ మంజు భార్గవి, దుర్గా రాణి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగం లో ఆధునిక పద్దతులు పాటించి అధిక దిగుబడులు పొందాలన్నారు. రైతులకు పలు అంశాలపై అవగాహన



అంక్సాపూర్‌లో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీలత

కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, ఏవో లావణ్య, ఏఈవో భార్గవ్, ఉద్యానవన శాఖ అధికారి రోహిత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోదిరే స్వామి, డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, జేజే నర్సయ్య, అనంత్‌రావు, గ్రామ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కోటగిరి: పంటల సాగులో రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని రుద్రూరు కేవీకే శాస్త్రవేత్త సాయి చరణ్ సూచించారు. పొతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో మంగళవారం వరి పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సాయిచరణ్ మాట్లాడుతూ అవసరం మేరకే యూరియా వినియోగించి పంట సాగు ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. రైతులు విత్తనాలు, మందులు కొనుగోలు చేసిన తర్వాత బిల్లులను తప్పనిసరి తీసుకోవాలని, పంటకాలం పూర్తయ్యే వరకు వాటిని భద్రపర్చుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులు తమ పేర్లు తప్పనిసరి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ప్రశాంతి, వెటర్నరీ అధికారి నారాయణ, వ్యవసాయ అధికారిణి నిశిత, ఏఈవో సుప్రియ, నాయకులు రామిరెడ్డి, మల్లుగొండ, లింగాప్ప, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డీసీవో



ఇస్సాపల్లిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీసీవో

ఆలూర్, మే27(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలంలోని ఇస్సాపల్లి, మచ్చర్ల గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీవో శ్రీనివాస్‌రావు పరిశీలించారు.తడిసిన ధాన్యాన్ని పరిశీలించి వెంటవెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయడానికి రైస్‌మిల్లర్లు ముందుకు రావడం లేదని దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నా యని సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్ డీసీవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్, ఇతర అధికారులు ఉన్నారు.

డ్రైనేజీల్లో పూడిక తొలగింపు



పచ్చల నడ్కుడలో ముళ్లపొదను, చెత్తచెదారాన్ని తొలగిస్తున్న కార్మికులు

వేల్పూర్, మే27(ఆంధ్రజ్యోతి): వేల్పూర్, పచ్చల నడ్కుడలో మురికి కాలువల నుంచి చెత్త చెదారం, డ్రైనేజీ పై నిండిన ముళ్లపొదలను మంగళవారం ఆయా గ్రామా పంచాయతీ పారిశుధ్య సిబ్బంది తొలగించారు. రోడ్డుపై మురికి కాలువల నుంచి తీసి రోడ్డుపై వేసిన బురద మట్టిని కూడా పారిశుధ్య సిబ్బంది తొలగించే పనులు చేపట్టారు. ఈనెల 27వ తేదీన'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం అనే కథనానికి స్పందించిన జీపీ అధికారులు పారిశుధ్య కార్మికులతో మురికి కాలువల శుభ్రం చేసే పనిని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీవో సాయిలు మాట్లాడుతూ వర్షకాలం సమీపిస్తున్నందున అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించడం జరిగిందన్నారు. చెత్త కుండీల ఏర్పాటు చేయాల్లన్న ఆలోచనతో ఉన్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం చేపట్టిన మురికి కాలువల శుభ్రత పనులను కార్యదర్శులు నవనీత, వినోద్ పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు మురికి కాలువలలో చెత్త చెదారం నిండకుండా శుభ్రం చేస్తూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలుశిక్ష

ముప్కాల్, మే27(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రంకెన్‌డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులకు నిర్మల్ జిల్లా గంజాల్‌కు చెందిన ముదరల్ శంకర్ పట్టుబడగా అతన్ని కోర్టుకు హాజరు పర్చగా ఆర్మూర్ సెకంట్‌క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్ రెండు రోజుల పాటు జైలుశిక్ష విధించినట్లు ఎస్సై రజనీకాంత్ తెలిపారు.

జాగృతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

భీమ్‌గల్,మే27(ఆంధ్రజ్యోతి):వచ్చేనెల 2వ తేదీన ఆవిర్భావ దినోత్సవం పురస్క రించుకుని జాగృతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు సాహిత్య విభాగం జిల్లా కో-కన్వీనర్ కంకనాల తెలిపారు. సాహిత్య రంగంలో యువతను ప్రోత్సహించడానికి తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న కృషి ముందుతరాలకు వెలుగుబాటలు వేస్తుందని ఆయన అన్నారు. తెలం గాణ సమాజంలో కన్పించే సమష్టితత్వాన్ని ప్రతిబింబించేలా యువ కవులు, కవయిత్రీలుసమ్మేళనంలో పాల్గొనాలని అన్నారు.తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూభాషల్లో సామర్థ్యంకలవారు 35ఏళ్లలోపు ఉన్నవారు అర్హులన్నారు.

జన్నేపల్లిలో ఎరువుల డీలర్లతో సమావేశం

నవీపేట,మే27(ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లిలో మంగళవారం ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. స్థానిక రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఏవో నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎరువులు, విత్తనాల దుకాణాలలో స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ప్రతి రైతుకు బిల్లులు ఇవ్వాలని, దుకాణదారులు అన్ని లైసెన్స్‌లు కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎరువులు, విత్తనాల డీలర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

మాక్లూర్, మే27(ఆంధ్రజ్యోతి):మండలంలోని అమ్రాద్‌గ్రామానికి చెందిన మంగళవారం జీవమ్మ(78)అనేవృద్ద మహిళ రోడ్డు ప్రమాదం లో మృతిచెందినట్లు ఎస్సైరాజశేఖర్ తెలిపారు.అందురాలైన జీవమ్మ మంగళవారం తన ఇంటిముందు పాకుకుంటు రోడ్డు దాటుతుండగా అదే సమయంలో కారు ఢీకొట్టింది.దీంతో తీవ్ర గాయాలైన జీవమ్మను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

ఘనంగా గుమ్మడి ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు

కోటగిరి,మే27(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని ఎక్లాస్‌పూర్ క్యాంప్‌లో గుమ్మడి ఆశ్రమ 3వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుమ్మడి శ్రీధర్, సుచిత్ర దంపతులకు చెందిన తనయుడు చౌరీస్ రాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గుమ్మడి చౌరీస్ రాజ్ జ్ఞాపకార్థం ఆశ్రమాన్ని నెలకొల్పడంతో పాటు పేద విద్యార్థులకు విద్యభ్యాసాన్ని ఫౌండేషన్ తరపున అందించడం అభినందనీయమని మాజీ జడ్పీటీసీ శంకర్ పటేల్ పేర్కొన్నారు. విద్యార్థులకు, సిబ్బందికి ఈ సందర్భంగా దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి వింటో అధ్యక్షులు కూచి సిద్దు, ఎక్లాస్‌పూర్ మాజీ సర్పంచ్ శ్రీహరి, ఆశ్రమ నిర్వాహకులు మధు, గ్రామ పెద్దలు రంగాబాబు చౌదరి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పలు సానిటేషన్ల పరిశీలన

ఆర్మూర్‌టౌన్,మే27(ఆంధ్రజ్యోతి):మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో సాని టేషన్‌ను మున్సిపల్ కమీషనర్ మంగళవారం పరిశీలించారు. రాబోవు వర్షకాలం దృష్ట్యా డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, ఎన్విరల్‌మెంట్ ఇంజనీర్ పూర్ణమౌళి, సానిటరీ జవాన్‌లు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా వసంత్ రెడ్డి

బోధన్‌రూరల్,మే27(ఆంధ్రజ్యోతి): బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నడ్పి వసంత్ రెడ్డిని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నియమించారు. నడ్పి వసంత్ రెడ్డి బోధన్ మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా ఉన్నారని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్యదాము రాజీనామా చేయడంతో ఆ స్థానంలో వైస్ చైర్మన్‌గా ఉన్న చీల శంకర్‌ను అధ్యక్షుడిగా ఇటీవల ఎమ్మెల్యే నియమించారు. ఉపాధ్యక్షులుగా డైరెక్టర్‌గా ఉన్న నడ్పి వసంత్ రెడ్డిని నియమించడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

బంధువులకు మృతదేహాలను ఇవ్వకుండా కాల్చివేయడం హేయమైన చర్య

ఆర్మూర్ రూరల్, మే27(ఆంధ్రజ్యోతి): మావోయిస్టు పార్టీ నాయకుల మృత దేహాలను బంధువులకు అప్పగించకుండా పోలీస్‌లే దహనం చేయడం హేయమైన చర్య అని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నిజామాబాద్ రూరల్, కామరెడ్డి జిల్లా కార్యదర్శి వి. ప్రభాకర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, ఇతర తెలుగు రాష్ట్రాల నేతలు ఈనెల 21న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెంది ఆరురోజులైన బంధువులకు వారి మృతదేహాలను అప్పగించకపోవడం కేంద్ర, రాష్ట్ర బీజేపీ ఏపీ కూ టమి ప్రభుత్వ ఫాసిస్టు దుర్మార్గానికి నిదర్శనమి ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ, డివిజన్ కార్యదర్శి దేవరాం, ఎం. ముత్తెన్న, సురేష్, రాజేశ్వర్, సత్తెక్క, కిషన్, నరేందర్, కిషోర్, అర్వింద్, నిఖిల్, రాములు పాల్గొన్నారు.

నందిపేటలో నెహ్రూ వర్ధంతి

నందిపేట , మే27(ఆంధ్రజ్యోతి): నందిపేట మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ తొలిప్రధాని పండిట్ జవహర్‌లాల్‌నెహ్రు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ స్వతంత్ర సమర యోధుడని స్వాతంత్ర ఉద్యమానికి విరాళాలు అందజేసిన కుటుంబం నెహ్రూదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, సీనియర్ నాయకులు పిప్పెర సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సిలెండర్ లింగం, దూడ వెంకటేష్, మజారుద్దిన్, నాయకులు మాన్సూర్ భూమేష్, జమీల్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్:పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంతో పాటు అశోక్‌నగర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సాయిబాబాగౌడ్, వైస్ చైర్మన్ ఇట్టెం జీవన్, నాయకులు పూల నర్సయ్య, శ్రావణ్, నటరాజ్, శాల ప్రసాద్,మోసిన్, నదిన్, నారాయణ, భరత్, పాల్గొన్నారు.

పొతంగల్ మండలానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు

కోటగిరి,మే27(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని పొతంగల్ మండలానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పొతంగల్ మండలంలోని పీఎస్ఆర్ నగర్ గ్రామంలో 200కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన సముదాయం నిర్మించేందుకు ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. బాన్సువాడ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయించిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోంపూర్ శివారులో ఇటీవల అధికారులు సర్వే నిర్వహించి 20ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని గుర్తించారు. బాన్సువాడ భవన సముదాయానికి సరిపడ స్థలం ఉండడంతో పాటు కొత్తగా ఏర్పడిన పొతంగల్ మండలంలో పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

బాన్సువాడలో..

బాన్సువాడటౌన్: బాన్సువాడ నియోజకవర్గానికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైనట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పోతంగల్ మండలం పీఎస్ఆర్ నగర్ గ్రామం సోంపూర్ శివారులో నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

తండ్రిని హత్య చేసిన నిందితుడి రిమాండ్

లింగంపేట,మే 26 (ఆంధ్రజ్యోతి):మండలంలోని అయ్యపల్లితండాలో శనివారం తండ్రిని హత్య చేసిన కొడుకు ప్రకాశ్‌నాయక్‌ను పోలీసులు సోమవారం రిమాండ్‌కు తరలించారు. తండ్రి రెండో పెళ్లి చేసుకుంటానని ప్రయత్నించడంతో తండ్రి కొడుకుల మధ్య జరిగిన ఘర్షణలో కొడుకు ప్రకాశ్ నాయక్ ఆవేశంతో తండ్రి తలపై గొడ్డలితో కొట్టడంతో తండ్రి మృతి చెందాడని సీఐ రవీందర్ నాయక్ తెలిపారు. విచా రణ జరిపిన పోలీసులు ప్రకాశ్ నాయక్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కార్యక్రమంలో ఏఎస్సై ప్రకాశ్‌నాయక్, సిబ్బంది ఉన్నారు.



రోడ్డుపైనే కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

సంతలో సమస్యల తిష్ట

- ఇరుకు స్థలంలోనే మద్నూర్ సంత
- రోడ్డు మీదే కూరగాయల విక్రయాలు
- మౌలిక వసతులు కల్పించని స్థానిక అధికారులు

మద్నూర్, మే 27 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ప్రతీ సోమవారం నిర్వహించే సంత అనేక సమస్యలకు నిలవుగా మారడంతో ప్రజలు సతమతమవుతున్నారు. పేరుకే మండల కేంద్రమైన సంతకు తగ్గట్టుగా విశాలమైన స్థలం లేకపోవడంతో గ్రామం నడిబొడ్డున ఉన్న గాంధీ చౌక్ నుంచి బస్టాండ్ వరకు ఇరుకు రహదారిపైనే సంతా నిర్వహిస్తున్నారు. ఉమ్మడి మద్నూర్ మండలంలోని 36 గ్రామాల నుంచి ప్రజలు వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. సంత రోజు గాంధీ చౌక్ నుంచి బస్టాండ్ వరకు ఇరువైపులా వ్యాపారులు కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో కేవలం ఐదు ఫీట్ల రోడ్డు మాత్రమే ఉంటుంది. వేలాదిమంది సంతకు రావడంతో రోడ్డు ఇరుకుగా మారిపోతోంది. దీంతో ఒకరికి ఒకరు తోసుకొంటూ రావాలసిన పరిస్థితి ఏర్పడుతోంది. సంత రోజు ఏవైనా వాహనాలు బస్టాండ్ నుంచి గ్రామంలోకి రావాలంటే వెళ్లడానికి సైతం ఇదే దారి ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంత రోజు గ్రామంలోకి వెళ్లడానికి ఎటువంటి వాహనానికి దారి ఉండటం లేదు .ఇరుకు టసంతతో గ్రామాల నుంచి వారాంతపు సంతకు వచ్చే వారికి ఇరుకు సంతలో ఇబ్బందులు మరిన్ని పెరిగాయి. అదేవిధంగా సంతకు వచ్చే ప్రజల కోసం మౌలిక సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల నుంచి సంతకు వచ్చే మహిళలకు మూత్రశాలలు లేకపోవడంతో తిప్పలు తప్పడం లేదు. అదేవిధంగా తాగునీటితో పాటు సంతలో ఐమాస్ట్ లైట్లు లేకపోవడంతో అటు కొనుగోలు దారులకు ఇటు విక్రయదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. జాతీయ రహదారి ఆనుకొని సంత ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. సంత రోడ్డుకు కాకుండా లోపలికి విశాలమైన స్థలంలోకి మార్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. మహిళలు మూత్రశాలలు లేక గ్రామానికి చివర్లో పంట భూములోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీకి తై బజార్ రూపంలో లక్షల్లో ఆదాయం ఉన్నాప్రజల సౌకర్యార్థం మూత్రశాలలు, తాగునీటి కల్పించలేకపోతున్నారు. దీనిపై స్థానిక నాయకులు స్పందించి మహిళలకు మూత్రశాలలైన ఏర్పాటు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.





నార్సింగ్‌పల్లిలో కాసిన మే పుష్పలు ఇలా..

కనువిందు చేస్తున్న మే పుష్పం

సిరికొండ, మే 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నార్సింగ్‌పల్లి గ్రామంలో ఓ రిటైర్డ్ టీచర్ ఇంటి ఆవరణలో పెరిగిన మే పుష్పాలు చూపరులకు కనువిందు చేస్తున్నాయి. నార్సింగ్‌పల్లి గ్రామంలో రిటైర్డ్ టీచర్ కాయిత సొలమన్ ఇంటి వద్ద నాటిన మే పుష్పం మొక్కకు పూసిన పుష్పాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. వివిధ దశల్లో పుష్పం పూచే విధానాన్ని చూసిన పలువురు ఆశ్చర్యానికి గురువుతున్నారు. పూలు కాసే సమయం కోసం ఏడాదంతా ఎదిరి చూడాల్సి వస్తుందని రిటైర్డ్ టీచర్ కాయిత సోలమన్ పేర్కొన్నారు.

సోంపూర్‌లో జింక పిల్లపై వీధి కుక్కల దాడి

కోటగిరి, మే 27 (ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామంలో జింక పిల్లపై మంగళవారం వీధి కుక్కలు దాడి చేశాయి. కుక్కలు జింక పిల్లను వెంబడించడాన్ని చూసిన స్థానికులు వీధికుక్కలను తరిమివేశారు. జింక పిల్లను గ్రామంలోకి తీసుకొచ్చి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. జింక పిల్లకు పశువైద్య కేంద్రంలో వైద్య చికిత్స అందించి వర్ని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టి ఫారెస్ట్ సెక్షన్ అధికారి సురేష్ తెలిపారు.

రోడ్డు పక్కనే వ్యర్థాలు!

- కంపుకొడుతున్న గ్రామ సరిహద్దులు
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు
- గడికోట పక్కనే కంపుకొడుతున్న వైనం
- అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు

దోమకొండ, మే 27 (ఆంధ్రజ్యోతి): దోమకొండ శివారు రోడ్లపై ఎటు చేసినా చికెన్ వ్యర్థాలు, ఇతర దుకాణదారుల చెత్తే దర్శనమిస్తోంది. ఆ ప్రాంతమంతా కండు కొడుతోంది. ఈ విషయం తెలిసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

ముక్కు మూసుకోవాల్సిందే..

పాత తాలుకా అయిన దోమకొండ మండల కేంద్రానికి పలువురు రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా ప్రతీ సోమవారం వారంతపు సంత ఉండటంతో భిక్కనూర్ మండలంలోని లక్ష్మీదేవునిపల్లి, అంతంపల్లి, గుర్జకుంట, ర్యాగట్లపల్లి, రామాయంపేట మండలం నుంచి ఆయా గ్రామాల రైతులు, వ్యాపారులు కూరగాయలు విక్రయించుకునేందుకు దోమకొండకు రాకపోకలు కొనసాగిస్తుంటారు. దోమకొండ గడికోట వందల ఏళ్ల చరిత్ర కలిగి ఉంది. కోటకు దేశవ్యాప్తంగా పేరుంది. అంతటి పేరున్న కోట పక్కనే చెత్తాచెదారం నిండి ఉండటంతో కోటకు వచ్చే పర్యాటకులు సైతం ముక్కు మూసుకుని వెళ్లే పరిస్థితి నెలకొంది.

గొట్టిముక్కుల ప్రజలకు ఇబ్బందులు

దోమకొండ నుంచి గొట్టిముక్కుల 3కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఆ గ్రామంలో 350 కుటుంబాలు నివసిస్తున్నాయి. కానీ అక్కడ ఎలాంటి వసతులు లేకపోవడంతో ప్రతీ చిన్నపనికి ప్రజలు దోమకొండకు వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. అయితే దోమకొండ కోట పక్కనే ఉన్న కుడిచెరువు వద్ద రోడ్డు పక్కనే కొందరు వ్యక్తులు చెత్తాచెదారం వేయడంతో దుర్వాసన వస్తోందని గ్రామస్థులు చెప్తున్నారు.

కుక్కల స్వైరవిహారం

రోడ్డుపక్కనే చికెన్ వ్యర్థాలు, ఇతరాత్ర దుకాణదారులు చెత్తను వేయడంతో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ద్వీచక్ర వాహనాలపై వెళ్లే వారు కుక్కలు అడ్డురావడంతో గాయాల పాలవుతున్నారు.

● ఉన్నాతాధికారులు అటునుంచి వెళ్లిన చెత్తపై పట్టింపేలేదు

గతంలో గొట్టిముక్కుల రోడ్డు నుంచి దోమకొండకు కలెక్టర్ అటుగా వెళ్లినప్పుడు చెత్త కుప్పలను, అక్కడి పరిసరాలను పరిశీలించారని, అయినా చర్యలు చేపట్టలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నాతాధికారులు సైతం పట్టింపు లేకుండా వెళ్లితే ఇక తమ గోడును ఎవరికి చెప్పుకోవాలని గొట్టిముక్కుల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కనే చెత్తఉన్న కనీసం చెత్త విషయంలో అధికారులకు ఆదేశాలు జారీ చేయకుండా వెళ్లడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.



గొట్టిముక్కుల రోడ్డు పక్కనే వేసిన వ్యర్థాలు



చెత్త కుప్పల గుండా వెళ్తున్న అధికారుల వాహనాలు

పెద్దఎత్తున రాకపోకలు

భిక్కనూర్ మండలంలోని టోల్‌గెట్ వద్ద నూతన కాంట్రాక్టర్ వచ్చిన తర్వాత అక్కడ లోకల్ వాహనాలకు అనుమతి ఇవ్వడం లేదని టోల్ గేట్ రుసుము తప్పించుకునేందకు ఎక్కువ వాహనాలు ఈ రోడ్డు గుండానే వెళ్తున్నాయి. దోమకొండ, మాచారెడ్డి, సిరికొండ, బీబీపేట, గంభీరావ్‌పేట, ఎల్లారెడ్డిపేట మండలాలకు వెళ్లే కార్లు, లారీలు, టిప్పర్‌లు ఎక్కువగా వెళ్లడంతో కుడి చెరువు చెత్త వేసిన చోట కుక్కలు ఉండటంతో ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇప్పటికే కొందరు బైక్‌లపై నుంచి కిందపడి కాళ్లు, చేతులు విరిగి ఆసుపత్రి పాలై సంఘటనలు చాలా ఉన్నాయి.

అధికారులు చర్యలు తీసుకోవాలి



● నత్తి రాజమౌళి, గొట్టిముక్కుల

దోమకొండ నుంచి గొట్టిముక్కుల గ్రామం వెళ్లేదారిలో చెత్తను వేయడంతో ఆ ప్రాంతం కంపు కొడుతోంది. అధికారులు స్పందించి అక్కడ చెత్త వేయకుండా చూడాలి. గడికోటకు చాల మంది పర్యాటకులు ఈ దారి గుండానే హైదరాబాద్ నుంచి వస్తువెళ్తుంటారు. కుక్కలు అక్కడ స్వైరవీహారం చేయడంతో ద్విచక్ర వాహనదారులు కింద పడి గాయాల పాలవుతున్నారు. అధికారులు వెంటనే చెత్తను తొలగించి, చెత్త వేయకుండా ఆదేశాలు జారీ చేసి వేసిన వారికి జరిమాన విధించాలని కోరుతున్నాం.

నిరుపయోగంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు

- డబుల్ ఇళ్లలోని వస్తువులు, విద్యుత్, ప్లంబింగ్ సామాన్లు చోరీకి గురవుతున్న వైనం
- ఇళ్లు అప్పగించకపోవడంతో ఆందోళనలకు దిగుతున్న లబ్ధిదారులు



ఇళ్లలో తాగి పారేసిన బీరుసీసాలు



ధ్వంసమైన కిటికీలు



గోడలకు పగుళ్లు ఏర్పడ్డ దృశ్యం

భిక్కనూరు, మే 27 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంలోని జాతీయరహదారి పక్కన నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వడంలో తీవ్రజాప్యం జరుగుతోంది. ఈ డబుల్ బెడ్‌రూం ఇళ్లను బీఆర్‌ఎస్ హయాంలో నిర్మించగా ఆ ప్రభుత్వంలోనే ప్రత్యేక గ్రామసభలను ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే మండలంలో మిగితా గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయగా భిక్కనూరు పట్టణంలో మాత్రం ఇప్పటికీ లబ్ధిదారులకు అప్పగించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా నేటికీ వీటి గురించి పట్టించుకోవడం లేదని, అసలు వీటిని పంపిణీ చేస్తారా చేయరా అని డబుల్ బెడ్ రూం లబ్ధిదారుల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. చాలారోజుల కిందంటే పూర్తి అయిన ఈ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇప్పటివరకు పంపిణీ చేయకపోవడంతో చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు మెలకెత్తడంతో పాటుగా మందుబాబులకు అడ్డాలుగా మారి అధ్వానంగా మారాయని జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వీటిని బాగుచేయించి అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

చోరీకి గురవుతున్న వస్తుసామగ్రి

చాలారోజుల క్రితమే భిక్కనూరులో పూర్తి అయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేయకపోవడం, ఈ ఇళ్ల వద్ద ఎలాంటి సెక్యూరిటీ లేక వాటిలోని పలురకాల సమాన్లు చోరీకి గురయ్యాయి. చాలా గదుల్లో పైపులు, నల్లాలు, సింక్‌లు, విద్యుత్‌కు సంబంధించి ఎంతో విలువైనా వైర్లు, స్వీచ్‌లు, బోర్డులు, హోల్డర్లు, బాత్‌రూం డోర్లు, కిటికీలను, ఈ డబుల్‌బెడ్ రూం ఇళ్లకు వేయ్యగా మిగిలిన కలర్లు, కలర్లు వేయ్యడానికి ఉపయోగించే వస్తువులను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. మరికొన్ని గదుల్లో కిటికీలు, డోర్లు, సింక్‌లు, ప్లంబింగ్, విద్యుత్ సామానును ధ్వంసం చేయగా కొన్ని గదుల్లో పగుళ్లు వచ్చిఫ్లోరింగ్ కుంగడం వంటివి జరుగుతున్నాయి. గతంలో వీటి చుట్టూ పెద్దచెట్లు, పిచ్చిమొక్కలు మొలకెత్తగాఇటీవల గ్రామపంచాయతీ సిబ్బంది వాటిని తొలగించారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా..

ఈ డబుల్‌బెడ్ రూం ఇళ్ల వద్ద ఎలాంటి కాపలా లేక పలువురు వాటిని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మార్చుకుంటున్నారు. ముఖ్యంగా పేకాట, మద్యం సిట్టింగులు ఈ డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో నిత్యకృత్యమయ్యాయి. ఈ డబుల్‌బెడ్‌రూం గదుల్లో ఎక్కడ చూసిన మందుసీసాలు, సిగరేట్, పేకాట డబ్బాలు దర్శనమిస్తున్నాయి. వీటికి వెంటనే అధికారులు మరమ్మతులు చేయించి గ్రామ సభలో ఎంపిక చేసి అందజేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఆందోళనలు చేస్తున్న లబ్ధిదారులు

గతంలో గ్రామసభ ద్వారా తమను గుర్తించారని, నేటికీ తమకు ఇళ్లను ఎందుకు కేటాయించలేదో తమకు అర్థంకావడం లేదని లబ్ధిదారులు ఆందోళనకు దిగుతున్నారు. ఇటీవల తహసీల్దార్ కార్యాలయం ఎదుట లబ్ధిదారులు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేసి వినతి పత్రాలను అందజేశారు. మరికొందరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమంలో పలుమార్లు వినతి పత్రాలను అందజేశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డబుల్‌బెడ్ రూం ఇళ్లకు మరమతులు చేయించి అందజేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

సిద్దాపూర్ రిజర్వాయర్ పూర్తి చేయిస్తా

- పూర్తయితే 14వేల ఎకరాలకు పుష్కలంగా నీరు
- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ టౌన్, మే 27 (ఆంధ్రజ్యోతి): సిద్దాపూర్ రిజర్వాయర్ పూర్తి చేయడమే తన ఆశయమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్, అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. సిద్దాపూర్ రిజర్వాయర్ 258 కోట్లతో 1టీఎంసీ కెపాసిటీతో నిర్మించడం జరుగుతోందని, పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్ పనులు పూర్తయితే 14వేల ఎకరాల మెట్టభూములకు పుష్కలంగా నీరు అందుతుందని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు ఎరువులు, పచ్చిరొట్ట అందుబాటులో ఉంచాలని, ఎరువుల కొరత రానివ్వొద్దని అధికారులకు సూచించారు. అనంతరం బాన్సువాడ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనుల విషయంలో ఆర్‌అండ్‌బి సీఈ రాజేశ్వర్‌తో సమీక్షా సమీవేశంలో మాట్లాడారు. కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రారంబోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ భూలక్ష్మి, అధికారులు, కాంట్రాక్టర్లున్నారు.

ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి కల్యాణోత్సవం

కోటగిరి, మే 27 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో దేవాంగ కులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి మాత కల్యాణోత్సవ వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. కార్యక్రమంలో దేవాంగ సంఘం నాయకులు శ్యాం సుందర్, గణేష్, నాగరాజు, శ్రీనివాస్, బాలరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ వేడుకను నిర్వహిస్తున్న దృశ్యం

పనులు ప్రారంభించేదెన్నడో?

- టెండర్లు ఖరారైనా మొదలు కాని కల్వర్టు పనులు
- నిధులు రావని వెనకడుగు వేస్తున్న కాంట్రాక్టర్!

కమ్మర్‌పల్లి, మే27 (ఆంధ్రజ్యోతి): కమ్మర్‌పల్లి నుంచి ఉప్లూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో ఇందిరమ్మ వరద కాల్వ వద్ద కాల్వర్లు పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో ఆ ప్రాంతంలో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రజలు ఈ రహదారి గుండా ప్రతీ శుక్రవారం పవిత్ర గోవదారి పుణ్యక్షేత్రంతో పాటు ఏర్గట్ల మీదుగా వర్షాకొండా, గుమ్మిర్యాల్, గోదావరికి వెళ్తుంటారు. గత 6 సంవత్సరాల క్రితం భారీ వర్షాలకు కల్వర్‌వద్ద గండి పడగా అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేస్తూ చేతులు దులుపుకుంటూ వస్తున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ముందుకు 27 సెప్టెంబరు 2023న (అప్పటి రోడ్లు భవనాలశాఖ మంత్రి) ప్రస్తుత బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కల్వర్టు పనుల నిమిత్తం ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా 50లక్షల నిధులు మంజూరు చేయించారు. ఆ పనులకు శంకుస్థాపన సైతం చేశారు. కానీ సదరు కాంట్రాక్టర్ పనులు నేటికీ ప్రారంభించలేదు.

బైపాస్ ఏర్పాటు చేస్తే తప్ప పనులు సాగవు

కల్వర్టు నిర్మాణ సమయంలో ఇందిరమ్మ వరద కాల్వ నుంచి చివరి వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగితే తప్ప కల్వర్టు పనులు చేపట్టడం సాధ్యం కాదని గ్రామస్థులు చెప్తున్నారు. అయితే బైపాస్ రోడ్డు వేయాలంటే రైతులు వేసుకున్న పంటలు లేని సమయంలో సాధ్యమవుతుంది. కానీ రైతులు ఎప్పటికప్పుడు పంటలు వేస్తూనే ఉండడంతో ఈ పనులు చేపట్టే అవకాశం లేకుండా పోతోంది. పంటల కోతలు అవుతున్నా కల్వర్టు నిర్మాణా పనులు మాత్రం ఎక్కడి గొంగళి అక్కడే మాదిరి మారింది. ప్రతీసారి భారీ వర్షాలు కురవడం కల్వర్టు వద్ద గుంత ఏర్పడడం గతకొన్ని సంవత్సరాలుగా జరుగుతూ వస్తోంది. ఇటీవల రహదారిపై గుంత కనిపించకపోవడంతో ఇటీవ రాత్రి సమయంలో ఒక కారు గుంతలో పడిపోయింది. రహదారి గుండా వెళ్తున్నవారు కారు అద్దాలు పగులగొట్టి అందులో ఉన్నవారిని బయటికి తీసి కాపాడారు. వర్షం కురిసిన ప్రతీసారి తాత్కాలింగా మొరం వేసి గుంతను పుడుస్తూ చేతులు దులుపుకుంటున్నారు తప్ప నిర్మాణ పనుల చేపట్టడం లేదనే విమర్శలున్నాయి.

ఈసారి కూడా నిర్మాణం లేనట్టేనా..?

గత యాసంగిలో రైతులు వేసుకున్న పంటల కోతలు పూర్తయినా పనులు చేపట్టేందుకు కావలసిన బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. అయితే మరో వారం పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు ప్రవేశించి వర్షకాలం ప్రారంభమవుతుండడంతో బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు సాధ్యం అయ్యే పరిస్థితి లేదు. దీంతో ఈ సారికూడా కల్వర్టు పనులు జరుగవన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

పనులు చేపట్టేందుకు కాంట్రక్టర్ వెనకడుగు

గత ప్రభుత్వ హయాంలో టెండర్లు ఖరారైనా కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇదివరకు పనులు చేసిన బిల్లులు రాకపోవడంతో గతంలో మంజూరైన చాలా పనులు ప్రారంభానికి నోచుకోవడంలేదు అందులో కమ్మర్‌పల్లి ఉప్లూర్ గ్రామాల మధ్య గల కల్వర్టు ఒకటి. ఈ నిర్మాణ పనులకు టెండర్లు ఖరురైనా పనులు చేయడానికి కాంట్రక్టర్ ముందుకు రాకపోవడంతో పనులు ముందుకు సాగడంలేదనే చెప్పాలి. బిల్లులు రావనే భయంతో కాంట్రాక్టర్ టెండర్‌ను రద్దు చేసుకునేందుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పాలకులు ఈ కల్వర్టు నిర్మాణ పనులపై దృష్టిపెట్టి పనులను పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



ఇటీవల కురిసిన వర్షాలకు మొరం కొట్టుకుపోయి ఏర్పడిన గుంత ఇదే..



అప్పటి మంత్రి శంకుస్థాపన చేసిన శిలాఫలకం

పనులు ప్రారంభించి వెంటనే పూర్తయ్యేలా చూడాలి



● చింతకుంట శ్రీనివాస్ ఉప్లూర్

కమ్మమర్‌పల్లి వరద కాల్వ వద్ద ఉప్లూర్ వెళ్లే దారిలో ప్రమాదకరంగా మారిన కల్వర్టు మరమ్మతు పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తయ్యేలా చూడాలి. కమ్మర్‌పల్లి నుంచి ఉప్లూర్ గ్రామానికి ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు వందల సంఖ్యలో వాహనాలు ఈ రహదారి గుండా రాకపోకలు సాగిస్తుంటాయి. కల్వర్టు గుంత వద్ద ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పనులకు టెండర్లు ఖరారైనప్పటికీ ప్రభుత్వం మారడంతో పనులు ముందుకు సాగడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పనులు పూర్తి అయ్యేలా చూడాలి.


కార్మిక శాఖ కార్యాలయంలో మాట్లాడుతున్న డీసీ యాదయ్య

గిగ్ వర్కర్లు పేర్లను నమోదు చేసుకోవాలి

మోపాల్, మే 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గిగ్ వర్కర్లుగా పనిచేస్తున్న వారు వారి సంస్థల యజమానులు తప్పనిసరిగా పేర్లను నమోదు చేసుకోవాలని కార్మిక శాఖ ఉపకమిషనర్ యాదయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈశ్రమ్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 23న ఇది ప్రారంభమైందని కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. గిగ్ వర్కర్లు మీసేవ కానీ ఇతర మొబైల్ ద్వారా కానీ ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈనెల 31 వరకే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కార్యాలయంలో ఆయా సంస్థలతో సమావేశం నిర్వహించి ఆదేశాలను ఇచ్చారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ యోహాన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

నెహ్రూ చిత్రపటానికి ఘన నివాళులు


నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ అర్బన్, మే 27 (ఆంధ్రజ్యోతి): భారతదేశ తొలిప్రధాని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బొబ్బిలి రామకృష్ణ, వేణురాజ్, తదితరులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలోని నెహ్రూపార్క్‌లో గల నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లిన నాయకుడు జవహర్‌లాల్ నెహ్రూ అని అన్నారు. ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారని అన్నారు. జిల్లాతో కూడా నెహ్రూకు అవినాభావ సంబంధం ఉందని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం సమయంలో ఆయన జిల్లాకు వచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, శ్రీనివాస్, దశాగౌడ్, వినయ్, ఉషా, లవంగ ప్రమోద్, నరేందర్‌గౌడ్, స్వామిగౌడ్, విజయ పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రులలో రెండో రోజు కొనసాగిన తనిఖీలు

నిజామాబాద్ అర్బన్, మే 27 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రైవేటు ఆసుపత్రులలో మంగళవారం రెండవ రోజు ఫైర్, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నగరంలోని తక్ష్ ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ పరికరాలను పరిశీలించారు. ఇటీవల రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు పోలీస్, ఫైర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంయుక్తంగా ప్రైవేటు ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫైర్ సేఫ్టీ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో 4వ టౌన్ ఎస్సై శ్రీకాంత్, నిజామాబాద్ ఫైర్ స్టేషన్ అధికారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మైనార్టీల నిరసన

నిజామాబాద్ అర్బన్, మే 27 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ అమైన్‌మెంట్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని నెహ్రూపార్క్ వద్ద నిరసన ప్రదర్శన చేశారు. నెహ్రూపార్క్ నుంచి అర్సాపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. వక్ఫ్ బిల్లుకు తాము వ్యతిరేకం అని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా వక్ఫ్ బిల్లును తీసుకువచ్చిందని విమర్శించారు. వక్ఫ్ బిల్లును రద్దు చేసేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పంజాబ్‌లో అక్రమంగా అరెస్టు చేసిన దళితులను విడుదల చేయాలి

నిజామాబాద్ అర్బన్, మే 27 (ఆంధ్రజ్యోతి): పంజాబ్‌లో అక్రమంగా అరెస్టు చేసిన దళితులను వెంటనే విడుదల చేయాలని, ప్రజలపై, రైతులపై ఆ రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధ ఖాండకు వ్యతిరేకంగా ఏఐకేఎంఎస్ జాతీయ సమితి పిలుపులో భాగంగా జిల్లా నాయకులు మంగళవారం కలెక్టరేట్‌లో నిరసన తెలిపి అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రంలోని సంగ్రూర్ జిల్లాలో సింధ్‌రాజ్ కుటుంబానికి 1000 ఎకరాల భూమి ఉందని అతనికి సంతానం లేకపోవడంతో అతని కుటుంబం మరణించిన తర్వాత ఆ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిందని అందులో 800 ఎకరాలు అక్కడి ప్రాంత దళితులు, నిరుపేదలకు ఇవ్వాలని జమీన్ ప్రాప్తి సంఘర్షణ కమిటీ ఆందోళన నిర్వహిస్తుంటే అక్కడి ప్రభుత్వం వారిని అరెస్టు చేసి జైల్లో పెట్టిందని, వారిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయరెడ్డి, సాయిలు, ఎర్రన్న, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

డిచ్‌పల్లి, మే 27 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని ఖిల్లా డిచ్‌పల్లికి చెందిన ఎర్ర ధర్మరాజు (34) అనే యువకుడు మంగళవారం ఉదయం చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఇన్‌చార్జి ఎస్సై సువాసిని తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గత కొద్ది రోజులుగా అప్పుల బాధతో ధర్మరాజు బాధపడుతున్నాడని ఆయన పెద్ద కుతూరు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం మానసిక క్షోభకు గురై జీవితంపై విరక్తి చెంది తన పంట పొలంలోని చెట్టుకు ఉరివేసుకున్నాడని తెలిపారు. మృతుని తండ్రి ఎర్రబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై తెలిపారు. ధర్మరాజుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు.

సీహెచ్‌సీని సందర్శించిన డీసీహెచ్‌ఎస్

డిచ్‌పల్లి, మే 27 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని మంగవారం జిల్లా ఆస్పత్రుల సమన్వయాధికారిని (డీసీహెచ్ఎస్) డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ సందర్శించారు. డాక్టర్లు వైద్య సిబ్బందితో సమావేశం అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో ఆస్పత్రిని కాయకల్ప రాష్ట్ర ప్రతినిధుల బృందం సందర్శించే అవకాశం ఉందన్నారు. ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారో లేదో పరిశీలిస్తారని డీసీహెచ్ఎస్ తెలిపారు. మెరుగైన పరిశుభ్రత, నాణ్యమైన వైద్యసేవలు ఆస్పత్రిలో పరిశీలించి కాయకల్ప అవార్డు అందజేస్తారన్నారు. డాక్టర్‌లు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి కాయకల్ప ప్రతినిధి బృందానికి వివరాలు తెలియజేయలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివశంకర్, సందిప్‌రెడ్డి, అశ్విని, రాజశ్రీ, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.

వర్షం నీరు నిలువకుండా చర్యలు చేపట్టాలి: కలెక్టర్


పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్

సుభాష్‌నగర్, మే 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, నివాస ప్రాంతాల్లోగల మురుగు కాలువల వర్షపునీరు నిలువ ఉండకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. మంగళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నుడా చైర్మన్ కేశవేణు తదితరులతో కలిసి నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపునీరు, చెత్తాచెదారం మురుగు కాలు వల్లోకి చేరి పూడిక వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయని అన్నారు. ముఖ్య కూ డళ్లలోని ప్రధాన రహదారులకు ఆనుకొని ఉన్న డ్రైనేజీల స్థితిగతులను పరిశీలించారు. బైపాస్ రోడ్‌లోని ఉర్దూ మీడియా స్కూల్ సమీపంలోని డ్రైనేజీని, నిజాంకాలనీలోని డ్రైనేజీ, బోధన్‌రోడ్‌లోని రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలోని మురుగు కాలువలను, ఆర్‌ఆర్ చౌరస్తా నుంచి పీఎఫ్ కార్యాలయం వరకు గల డ్రైనేజీలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కొత్తగా నిర్మించదలచిన మురుగు కాలువల ప్రతిపాదిత స్థలాలను సందర్శించి మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. పలు చోట్ల డ్రైనేజీలను ఆక్రమించుకొని నిర్మాణాలు కలిగి ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. ముఖ్యంగా మురుగు కాలువల్లో పేరుకుపోయిన పూడికతో పాటు చెత్తా చెదారం తొలగించాలని ఎక్కడ కూడా వర్షపునీరు నిలువ ఉండకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్‌లను శుభ్రం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాలు కురవకముందే డి-ఫిల్టింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీ పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టి సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, మున్సిపల్ ఈఈ మురళీమోహన్‌రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వయోవృద్ధుల సమస్యలపై జిల్లా స్థాయి సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్

నిజామాబాద్ అర్బన్, మే 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వయోవృద్ధుల సంక్షేమం, వివిధ అభివృద్ధి పథకాలలో వయోవృద్ధుల సంరక్షణ, పోషణ మరియు నిర్వాహణపై మంగళవారం జిల్లా మహిళా శిశుసంక్షేమ, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ అంకిత్ హాజరుకాగా జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సమస్యల గురించి వారు ఎదుర్కొంటున్న కుటుంబ పోషణ సమస్యలపై చర్చిం చారు. జిల్లాస్థాయిలో పోషణ, నిర్వాహణ చట్టం కింద స్వీకరించిన 13 దరఖాస్తులలో 12 మంది వయోవృద్ధుల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు కార్యాలయం ద్వారా 1558 సీనియర్ సిటీజన్ గుర్తింపు కార్డులు జారీ చేశామని ఏప్రిల్ 2025 నాటికి 67వేల 312 మంది వృద్ధులకు డీఆర్‌డీఏ కార్యాలయం ద్వారా వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 2లక్షల 25వేల 383 మంది వయోవృద్ధులు ఓటు హక్కు నమోదు చేసుకున్నారని తెలిపారు. జిల్లాలో వయోవృద్ధులకు ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఆర్‌డీవో రాజేంద్రకుమార్ మాట్లాడుతూ.. నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ బస్వారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ, సీనియర్ సిటీజన్ అసోసియేషన్ ప్రతినిధులు, ట్రస్ట్‌ల ప్రతినిధులు, వృద్ధాశ్రమాల నిర్వాహకులు పాల్గొన్నారు.


విద్యార్థిని కీర్తనను శాలువాతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఉత్తమ విద్యార్థికి రూరల్ ఎమ్మెల్యే సన్మానం

ఇందల్వాయి, మే 27 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విడుదలైన ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో 4వ ర్యాంకు సాధించిన కీర్తనకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కీర్తన డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం సోషల్ వెల్ఫేర్‌లో ఇంటర్మీడియెట్ బైపీసీలో 1000/993 మార్కులు సాధించి స్టేట్ 4వ ర్యాంకు సాధించినందుకు ఎమ్మెల్యే కీర్తనకు శాలువాతో సన్మానించి పారితోషకం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, మల్లాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోట ప్రకాశ్, తోట కిషన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు


గోదాంను తనిఖీ చేస్తున్న తహశీల్దార్

ధర్పల్లి, మే 27 (ఆంధ్రజ్యోతి): ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శాంత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోగల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంతో పాటు మండలంలోని ఒన్నాజీపేట్, రామడుగు గ్రామాలలో ఎరువుల గిడ్డంగులను ఆమె మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంల స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఎరువులు రైతులకు అవసరం మేర అందుబాటులో ఉన్నాయని రైతులు అవసరానికంటే ఎక్కువ కొనుగోలు చేసి బ్లాక్ చేయవద్దని సూచించారు. ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఖరీఫ్‌కు సంబంధించి సబ్సిడీ విత్తనాలు, ఎరువులు సింగిల్ విండోలలో అందుబాటులో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సీఈవో సంతోష్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.


వ్యాయామం చేస్తున్న మహిళలు

గర్భిణులు వ్యాయామం చేయాలి

ఇందల్వాయి, మే 27 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం చేయాలని గర్భిణీలకు వైద్యాధికారి సుశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య విద్యపై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం చేయాలన్నారు. మానసిక శారీరక ఆరోగ్యం కోసం ఖచ్చితంగా శారీరక శ్రమ చేయాలని తెలిపారు. సాధారణ ప్రసవం కోసం తగిన యోగా చేయాలని తెలిపారు. గర్భిణులు పౌష్టికాహారం, తాజా ఆకు కూరలు, గుడ్లు, పాలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలన్నారు. ప్రతి సోమవారం, మంగళవారం అమ్మ ఒడిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి భువన, ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు దేవపాలం, ఆరోగ్య కార్యకర్తలు సంతోషి, మమత, ఇందిర, ఆనంద్, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నిషియన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలించిన ఎంపీడీవో

మోపాల్, మే 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంచిప్ప గ్రామ పంచాయతీని మంగళవారం మోపాల్ మండల అభివృద్ధి అధికారి రాములు నాయక్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా గ్రామాల్లో ఎక్కడ కూడా నీటి నిలువ లేకుండా చూడాలని గ్రామస్థాయి అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా మురికి చెత్త లేకుండా చూడాలన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఇద్దరు డిబార్

డిచ్‌పల్లి, మే 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ రెగ్యులర్, బ్యాక్‌లగ్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయని ఆడిట్‌సెల్ డైరెక్టర్ ప్రొ.ఘంట చంద్రశేఖర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 32పరీక్ష కేంద్రాలలో పరీక్షలు జరిగాయని ఘంట చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం జరిగిన 2,4,6వ సెమిస్టర్ పరీక్షలకు 5988 విద్యార్థులకు గాను 5486 హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన సెమిస్టర్ పరీక్షలకు 7846 గాను 7180 హాజరయ్యరని, 665 గైర్హాజరయ్యారని ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌చేస్తు డిబార్ అయ్యారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వశిష్ఠ కామారెడ్డి పరీక్ష కేంద్రాలో ఒక్కొ విద్యార్థి డిబార్ అయ్యారని చంద్రశేఖర్ తెలిపారు.

తీర్థయాత్రలకు ప్రత్యేక రైళ్లు

సుభాష్‌నగర్, మే 27 (ఆంధ్రజ్యోతి): తీర్థయాత్రలకు వెళ్లే ప్రయాణికుల కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఐఆర్‌సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో జూన్ 14 నుంచి జూలై 13 వరకు రెండు ప్రత్యేక ప్యాకేజీలుగా హైదరాబాద్ నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్యాకేజీ-1లో గంగరామాయణ పుణ్యక్షేత్ర యాత్ర, కాశీ, అయోధ్య, ప్రయాగరాజ్, శృంగావర్‌పుర్, నైమిశ్యారణ్య జూన్ 14న ఈ ప్యాకేజీ ప్రారంభమై 22 వరకు ఉంటుందన్నారు. సాధారణ టిక్కెట్ ధర 16వేల 200లు, థర్డ్ ఏసీ ధర 26వేల 500, సెకండ్ ఏసీ ధర రూ.35వేలు ఉంటుందన్నారు. సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, కాజీపేట్, వరంగల్, డోర్నకల్, ఖమ్మం, విజయవాడ, ఏలూర్, రాజమండ్రి, తూని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస, బరంపూర్, భువనేశ్వరి మీదుగా ఈ రైలు వెళ్తుందన్నారు. ప్యాకేజీ-2లో 5 జ్యోతిర్లింగాల యాత్ర ఉంటుందన్నారు. ఉజ్జయిని, త్రయంబకేశ్వర్, భీమాశంకర్, ఘృష్ణేశ్వర్, ఎల్లోరా, నాగ్‌పూర్ ప్రాంతాలను సందర్శించవచ్చన్నారు. ఈ యాత్ర జూలై 5న ప్రారంభమై 13 వరకు ఉంటుందన్నారు. టిక్కెట్ ధర 14వేల 700లు, థర్డ్ ఏసీ ధర 22వేల 900లు, సెకండ్ ఏసీ ధర 29వేల 900లు ఉంటుందని తెలిపారు. వీటితో పాటు భోజన సౌకర్యాలు అన్నీ ఉచితం అని ఆయన తెలిపారు.

'పహల్గామ్ హత్యలపై సమగ్ర విచారణ జరిపించాలి'

సిరికొండ: పహల్గామ్ పర్యాటకుల హత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడమొక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.దాసు భారత ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశం అనంతరం దాసు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ దేశంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను దేశ ప్రజలకు నిర్భయంగా ప్రకటించడానికి ఎందుకు సంకోచిస్తున్నారని అన్నారు. పాకిస్తాన్‌లో దాక్కున్న టెర్రరిస్టులపై భారత సైనం చేసిన దాడులను నిలిపి వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడమేమిటని దాసు ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్‌లో దాగి ఉన్న నిజాలను బహిర్గం చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భీమ్‌గల్ సబ్‌డివిజన్ కార్యదర్శి వి.బాలయ్య, శంకర్, ఏఐకెఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్ మార్క్స్, పీవైఎల్ మండల అధ్యక్షుడు సంజీవ్ నాయకులు లింగం తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం సాగుకు సన్నద్ధం

(ఐదో పేజీ తరువాయి)

వర్ని, రుద్రూర్ మండలాల్లో జూన్ ఆరంభం నుంచి వరినాట్లను వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. జిల్లాలో రైతులు పంటలు వేసేందుకు సిద్ధమవుతుండటంతో అధికారులు కూడా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి విత్తన షాపులను తనిఖీలను చేస్తున్నారు. ఆయా షాపుల్లో విత్తనాలను పరిశీలించడంతో పాటు అన్ని రసీదులను చూస్తున్నారు. విత్తన సంస్థ ధ్రువీకరించిన విత్తనాలే అమ్మాలని ఆదేశాలు ఇస్తున్నారు. విత్తన ప్యాకెట్ల నెంబర్, సర్టిఫికేషన్, వ్యాలిడిటి సమయం పరిశీలిస్తున్నారు. రైతులకు కూడా గుర్తింపు ఉన్న విత్తనాలనే కొనుగోలు చేయాలని కోరుతున్నారు. లైసెన్స్ డీలర్ల వద్ద విత్తనాలను కొనుగోలు చేయడంతో పాటు తప్పని సరిగా రసీదులను తీసుకోవాలని కోరుతున్నారు. జిల్లాలో వానాకాలం ఆరంభం కానుండటంతో ముందస్తు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. జిల్లాలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాబోయే ఏడు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో ఉమ్మడి జిల్లా పరిధిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని అన్నారు. ఈదురు గాలులు కూడా గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం పడనుండగా మరికొన్ని మండలాల పరిధిలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే వారం రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నాయని వారు తెలిపారు. నైరుతి రుతుపవనాలు ప్రవేశించినందున వాటి ప్రభావంతో ఈ వర్షాలు పడనున్నాయని పొలాస పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీలక్ష్మి తెలిపారు. మరో వారం రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉండటంతో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు కూడా వ్యవసాయ అనుబంధ శాఖలతో సమీక్షించారు. పూర్తిస్థాయిలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారు.

పసుపు బోర్డుకు రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కేటాయింపు

నిజామాబాద్, మే 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పసుపు బోర్డు కార్యాలయం కోసం రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉత్తర్వులను జారీచేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం 4052 స్క్వైర్ ఫీట్ల వైశాల్యంలో ఉన్న ఈ క్యాంపు కార్యాలయాన్ని పసుపు బోర్డు కోసం కేటాయించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం నెలకు 52వేల 676 రూపాయలు కిరాయి కింద రోడ్లు భవనాల శాఖకు చెల్లింపులు చేయాలని కోరారు. భవన కేటాయింపు కోసం ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ తగిన చర్యలు తీసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో కోరారు. పసుపు బోర్డు కార్యాలయం కోసం ఖాళీగా ఉన్న భవనాన్ని కేటాయించాలని ఎంపీ అర్వింద్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పసుపు బోర్డు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయగా రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇక కొనసాగనుంది.

రేపటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ మూల్యాంకనం

నిజామాబాద్ అర్బన్, మే 27 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ జవాబు పత్రాల మూల్యాంకనం ఈనెల 29 నుంచి ప్రారంభం కానున్నట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్టుల మూల్యాంకనం విధులలో పాల్గొనేందుకు గాను ప్రభుత్వ, ఎయిడెడ్, మోడల్, అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న ఆయా సబ్జెక్టుల లెక్చరర్ల ఆర్డర్ కాపీలను కళాశాలల లాగిన్‌లలోంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు అధ్యాపకులను రిలీవ్ చేయాలన్నారు. రిలీవ్ చేయకుంటే నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని అన్నారు. ఈనెల 29 ఉదయం 10గంటలకు ఖిల్లా బాలుర జూనియర్ కళాశాల వద్ద మూల్యాంకనం కేంద్రంలో అధ్యాపకులు రిపోర్ట్ చేయాలన్నారు. నాట్ అపాయింట్‌మెంట్ లిస్ట్‌లో ఉన్న అధ్యాపకులను కూడా మూల్యాంకనం విధుల్లో తీసుకుంటామన్నారు.

ముగిసిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు..

ఇంటర్మీడియెట్ మొదటి, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు మంగళవారం ముగిశాయి. ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు కెమిస్ట్రీ, కామర్స్ పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు కెమిస్ట్రీ, కామర్స్ పేపర్-2 పరీక్షలు నిర్వహించారు. బుధవారం వొకేషనల్ విద్యార్థుల పరీక్షలతో ముగియనున్నాయి.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నిజామాబాద్ కల్చరల్, మే 27 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ అక్షరాస్యత సాధనలో ఏర్పడిన అక్షర కిరణోద్యమ సంస్థ 32వ వసంతాలను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 30న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహణ కమిటీ ప్రతినిధులు రాజయ్య, సిర్పలింగం పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ నాడు సంపూర్ణ అక్షరాస్యత సాధనలో కళాకారులు ఎన్నో ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేశారని అన్నారు. కళాకారులందరిని ఒకే వేదికపై తీసుకువచ్చి సన్మానించాలనే ఉద్దేశ్యంతో ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశామని తెలిపారు.